సంక్షేమం మెచ్చి బీఆర్ఎస్‌లోకి చేరికలు

మాదాపూర్, నవంబర్ 24: కార్యకర్తలే పార్టీకి బలోపేతమని స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్, యూత్ కాలనీకి చెందిన బీజేపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు హఫీజ్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కార్యకర్తలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని, 9 ఏండ్ల పాలనలో 100 ఏండ్ల సుస్థిరతను సాధించిందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత 9 ఏండ్లలో రూ. 9 వేల కోట్ల వ్యయంతో ఊహించని అభివృద్ధి సాధించామని, నియోజకవర్గాన్ని ఇంతలా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారం ఎంతో ఉందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కృషి ఎంతగానో అవసరమన్నారు. కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మా మద్దతు అరెకపూడి గాంధీకే..

కొండాపూర్, నవంబర్ 24 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పలు కాలనీ అసోసియేషన్లు ముక్త కంఠంతో నినాదించాయి. చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీతో కలిసి పలు కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా మద్దతు బీఆర్ఎస్ పార్టీ, అభ్యర్థి అరెకపూడి గాంధీకే ఉంటుందన్నారు. కాలనీల అభివృద్ధికి అరెకపూడి గాంధీ ఎంతగానో సహకరించారని, ప్రతి సమస్యను పరిష్కరించేలా తగు చర్యలు తీసుకున్నారన్నారు. ఎన్నో ఏండ్లుగా తీరని సమస్యలకు సైతం శాశ్వత పరిష్కారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

చందానగర్‌లోని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజులరెడ్డి

28న 'సంకల్ప్ కిరణ్ పురస్కార్'

కొండాపూర్, నవంబర్ 24 : సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 28న 'సంకల్ప్ కిరణ్ పురస్కార్' అవార్డుల ప్రధానోత్సవాన్ని మాదాపూర్‌లోని శిల్పారామం సంప్రదాయ వేదికలో నిర్వహించనున్నట్లు సుచిర్ ఇండియా ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆతిథ్య సంస్థల్లో ఒకటైన సుచిర్ ఇండియా సీఎస్ఆర్ విభాగమైన సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ అవార్డుల ప్రధానోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పద్మవిభూషణ్, ఒలంపిక్ విజేత, బాక్సర్ మేరీ కోమ్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.

కబడ్డీ ఖోఖోలలో జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి

రూరల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో గోవా రూరల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవాలో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ ఖోఖో పోటీలలో హైదర్‌నగర్ డివిజన్ రిషి మహిళా కళాశాల విద్యార్థినిల జట్టు తెలంగాణ రూరల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రెండు క్రీడలలో జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతిని సొంతం చేసుకున్నది. మహిళా కబడ్డీ క్రీడలో బృంద సారధి సౌజన్య, ఖోఖో క్రీడలో బృంద సారధి వైష్ణవి సారథ్యంలో బృందం ప్రత్యర్థుల జట్లను ఓడించి ప్రథమ స్థానాలలో నిలిచాయి. ఈ మేరకు విజేతల బృందాలను కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ , డైరెక్టర్ మాధవీలత సహా ఇతర సిబ్బంది శుక్రవారం కళాశాలలో అభినందించారు.

– మియాపూర్, నవంబర్ 24

గాంధీని మూడోసారి గెలిపించుకుందాం..

ఎమ్మెల్యే గాంధీకి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మియాపూర్, నవంబర్ 24 : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి , విప్ గాంధీకి మద్దతుగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. శుక్రవారం ఎఫ్‌సీఐ కాలనీలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ శ్రీకాంత్ ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీని మూడోసారి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి మరింతగా బాటలు వేసుకోవాలన్నారు. అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు సేవలను అందించే గాంధీకి విశేష ఆదరణ నెలకొన్నదన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారంలో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని వారు ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మియాపూర్ డివిజన్ ఎఫ్‌సీఐ కాలనీలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

ఆల్విన్ కాలనీ డివిజన్ జయనగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్, గాంధీ సతీమణి అరెకపూడి శ్యామల

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి..

కొండాపూర్, నవంబర్ 24 : బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాలు చేకూరుతాయని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. శుక్రవారం ఆయన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా కొండాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటెయ్యండి..

కొండాపూర్ : అభివృద్ధి, సంక్షేమాలను చూసి బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా శుక్రవారం ఆమె డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి..

శేరిలింగంపల్లి: బీఆర్ఎస్ హయాంలోనే శేరిలింగంపల్లిలో అభివృద్ధి జరిగిందని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి జర్నలిస్టుకాలనీలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ తరుపున ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరుడి గణేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మంజులరెడ్డి

గౌలిదొడ్డి జర్నలిస్టు కాలనీలో బీఆర్ఎస్ తరుపున ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

కొండాపూర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ హమీద్ పటేల్

హైదర్‌నగర్ డివిజన్‌లో ప్రచారంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు

PUBLIC NOTICE

General public are hereby informed that my client **Sri.PULI SRIHARSHA** S/o. P.Ramesh Babu, Age:31 Years, Occ: Business, R/o. H.No.14-436-1, Near Surya Restaurant Road, Rajupeta, Tiruvuru, N.T.R.District, Andhra Pradesh is purchased the land admeasuring 300 square yards or equivalent to 251.00 square meters, Plot No.43 in survey No.66/2, Situated at Rayadurg Nowakalasa, Serlingam pally Mandal, Ranga Reddy District, State of Telangana and bounded by: **NORTH:** PLOT No.24, **SOUTH:** "30" FEET WIDE ROAD, **EAST:** "30" FEET WIDE ROAD, **WEST:** PLOT No.42 and upon consensus he has also paid the maximum amount towards part of sale consideration to P.Prem kumar S/o.P.Perumal, Age: 45 years, Occ: Employee, R/o.H.No.11/A, Thiruvalluvar Street, Manvalanagar, Vengathur, Tiruvallur, Tamilnadu-602002 and Shilpa Chowdary Edupuganti W/o. P.Prem kumar, Age:39 years, Occ: Employee, R/o. H.No.11/A, Thiruvalluvar Street, Manvalanagar, Vengathur, Tiruvallur, Tamilnadu-602002 who are the absolute owners and peaceful possessors of the said property through registered sale deed bearing No.1820/2020,Dated:05-03-2020, Registered at Sub-Registrar office, Serlingampally, Ranga Reddy District from Guduri Kanaka durga Satyanaraya namma @ Guduri kanaka Durga.

Anybody having any claims, rights or interest with regard to the above said property may contact the undersigned along with the relevant original documents within 15 days from the date of publication of this notice or else my client shall proceed with the sale transaction and get the property registered in his name by paying the balance sale consideration. My client shall not be responsible for any claims thereafter and anybody doing so shall be solely responsible for the costs and consequences thereof.

Sd/- J. SATYA RAMESH
ADVOCATE
8-2-293/136 & 137,
opp to Nandi Nagar Bus Stop,
Nandi Nagar, Road No.14, Banjara Hills,
Hyderabad. Phone: 9000931112.